ఆకాశవాణి  : హైదరాబాద్ కేంద్రం

జాతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ: 26.03.2024                                        సమయం: 19.05 గంటలు

ముఖ్యాంశాలు

1. వేసవికాలంలో తీవ్రమైన వడగాలులు వీచే పరిస్థితులున్న నేపథ్యంలో కేంద్ర ఎన్నికల సంఘం అన్ని రాష్ట్రాల, కేంద్ర పాలిత ప్రాంతాల ఎన్నికల అధికారులకు సూచనలు జారీ చేసింది.
2. వివిధ రాష్ట్రాల్లో వచ్చే ఒకే విధమైన ఫిర్యాదులపై ఎన్నికల అధికారులు భిన్నంగా స్పందించడం పట్ల భారతీయ జనతా పార్టీ ఈరోజు ఎన్నికల కమిషన్కు ఫిర్యాదు చేసింది.
3. ఢిల్లీ మద్యం కుంభకోణంలో బిఆర్ఎస్ నాయకురాలు కవితకు ఢిల్లీ కోర్టు ఈరోజు వచ్చే నెల 9వ తేదీ వరకు  జ్యుడీషియల్ కస్టడీ విధించడంతో ఆమెను ఈరోజు తీహార్ జైలుకి తరలించారు.
4. అమెరికాలోని బాల్టీ మోర్ లో ఈరోజు ఒక నౌక ఢీకొనడంతో ప్రధాన వంతెన ఒకటి కూలిపోవడంతో అనేక వాహనాలు నదిలో పడిపోయాయి. 20 మందికి పైగా ఆచూకీ తెలియడం లేదు.

---------

**E C - ADVISORY:** వేసవికాలంలో తీవ్రమైన వడగాలులు వీచే పరిస్థితులున్న నేపథ్యంలో కేంద్ర ఎన్నికల సంఘం అన్ని రాష్ట్రాల, కేంద్ర పాలిత ప్రాంతాల ఎన్నికల అధికారులకు సూచనలు జారీ చేసింది. ఈ వేసవిలో సాధారణం కంటే ఎక్కువ ఉష్ణోగ్రతలు నమోదయ్యే

అవకాశం ఉన్నాయని భారత వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో ఈ సూచనలు జారీ చేసింది. ఐఎండి నివేదికల ప్రకారం మార్చి నుండి జూన్ వరకు దేశంలో బలమైన వేడిగాలులు వీచే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో జాతీయ విపత్తు నిర్వహణా ప్రాధికార సంస్థ NDMA చేయవలసిన, చేయకూడని పనులను సూచిస్తూ జారీ చేసిన మార్గదర్శకాల కాపీని ఎన్నికల సంఘం అధికారులతో పంచుకుంది. ప్రతి ఒక్కరూ తగినంత నీరు తాగాలని, నిల్వ చేసిన ఆహార పదార్థాల వినియోగానికి దూరంగా ఉండాలని సూచించింది. పోలింగ్ కేంద్రాల వద్ద తాగునీరు, తగినంత నీడ ఉండేటట్లు మౌలిక సదుపాయాలు కల్పించాలని ప్రధాన ఎన్నికల అధికారులను కోరింది.

**BJP- LS CANDIDATES:** లోక్సభ ఎన్నికలకు భారతీయ జనతా పార్టీ మరో ముగ్గురు అభ్యర్థుల పేర్లను ప్రకటించింది. రాజస్థాన్లోని దోస నుంచి కన్హయాలాల్ మీనా పోటీ చేస్తారని కరౌళీధోల్పూర్ లోక్సభ స్థానం నుంచి హిందూ దేవి జాదవ్ పోటీ చేస్తారని పార్టీ ప్రకటించింది. ఇన్నర్ మణిపూర్ పార్లమెంటరీ నియోజకవర్గంలో బసంత్ కుమార్ సింగ్ బిజెపి అభ్యర్థిగా పోటీ చేస్తారు.

**ECI- BJP:** వివిధ రాష్ట్రాల్లో వచ్చే ఒకే విధమైన ఫిర్యాదులపై ఎన్నికల అధికారులు వేరువేరుగా స్పందించడం పట్ల భారతీయ జనతా పార్టీ ఈరోజు ఎన్నికల కమిషన్కు ఫిర్యాదు చేసింది. భారతీయ జనతా పార్టీ నాయకురాలు కేంద్ర మంత్రి శోభ కరండ్ లాజే పై అభ్యంతర కైరమైన వ్యాఖ్యలు చేశారంటూ చర్య తీసుకున్న ఎన్నికల అధికారులు, తమిళనాడు మంత్రి ఒకరు, అదే విధమైన వ్యాఖ్యలు చేస్తే పరిగణలోకి తీసుకుని చర్య తీసుకోలేదని భారతీయ జనతా పార్టీ ఆరోపించింది. పార్టీ నాయకుడు అశ్విని వైష్ణవ్ మరొక నాయకుడు వినోద్ తాడే ఈ అంశంపై న్యూఢిల్లీలో ఒక ప్రతినిధి బృందంతో కలిసి ఎన్నికల ప్రధాన కమిషనర్ను కలుసుకున్నారు. సమావేశానంతరం విలేకరులతో మాట్లాడుతూ వినోద్ తాడే శివసేన యుబిటి నాయకుడు సంజయ్ రాత్ ఇటీవల ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పట్ల చేసిన

అభ్యంతరకరమైన అవమానకరమైన వ్యాఖ్యల గురించి ప్రస్తావించారు. ఎన్నికల కార్యకలాపాలు ఊపందుకొనున్న నేపథ్యంలో ఇటువంటి వ్యాఖ్యలను నిరోధించవలసిన అవసరం ఉందని పరిశీలించాలని వారు ఎన్నికల కమిషన్ కోరారు.

**HIMACHAL PRADESH BJP CANDIDATES:** హిమాచల్ ప్రదేశ్ లో ఆరు శాసనసభ స్థానాలకు జరిగే ఉప ఎన్నికలకు భారతీయ జనతా పార్టీ కేంద్ర ఎన్నికల కమిటీ అభ్యర్థులను ప్రకటించింది. ఇటీవల కాంగ్రెస్ పార్టీని విడిచిపెట్టి బిజెపిలో చేరిన మొత్తం ఆరుగురు ఎమ్మెల్యేలను ఈ శాసనసభ ఉప ఎన్నికల్లో అభ్యర్థులుగా నిలబెట్టారు. ధరమ్ శాల నుంచి సుదీర్ శర్మ లాహోల్ స్పితి నుంచి రవి ఠాకూర్ కుట్ల హర్ నుంచి దేవేంద్ర కుమార్ భుట్టో. Rajinder Rana Sujanpur, Indradutt Lakhanpal Badsar, Chaitanya Sharma Gagret ఉన్నారు. శాసనసభలో బడ్జెట్ సమావేశంలో సభకు బడ్జెట్ సమర్పిస్తున్న టైం లో గైర్హాజరు అయినందుకు రాష్ట్ర శాసనసభ స్పీకర్ ఈ ఎమ్మెల్యేలను అనర్హులుగా ప్రకటించారు.

**BJP JOIN:** కాంగ్రెస్ పార్లమెంట్ సభ్యుడు రవణీత్ సింగ్ బిట్టు ఈరోజు బీజేపీలో చేరారు. ఢిల్లీలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో బిజెపి ప్రధాన కార్యదర్శి వినోద్ తావ్డే సమక్షంలో ఆయన పార్టీలో చేరారు. ప్రస్తుతం రవనీత్ సింగ్ లూధియానా ఎంపీగా ఉన్నారు.

**EC – CVIGIL APP :** సీ విజల్ యాప్ ద్వారా భారత ఎన్నికల సంఘం - ఎన్నికల ప్రక్రియపై నిఘాను ఉంచింది. ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఉల్లంఘనలకు సంబంధించి పరిష్కారాలు, నమోదు నివేదించడం లాంటి అన్ని వ్యవహారాలు ఈ యాప్ లో నిర్వహించవచ్చు. ఈ యాప్ ను ఉపయోగించి ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఉల్లంఘనలకు సంబంధించి ఫొటోలను, వీడియోలను సేకరించడం ద్వారా ఆన్ లైన్ లో కంప్లయింట్లు నమోదు చేయవచ్చు. ప్రజల చేతిలో ఈ సీ విజిల్ యాప్ ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఉల్లంఘనలకు సంబంధించి ఒక ప్రభావవంతమైన పరికరం కానుంది. దీనిని

ఉపయోగించి పౌరులు ఎన్నికల నియమావళి వ్యయాలకు సంబంధించిన ఉల్లంఘనలు నమోదు చేయవచ్చు. ఇందులో నమోదు చేసిన ఉల్లంఘనలపై 100 నిమిషాలలో చర్యలు తీసుకుంటామని ప్రధాన ఎన్నికల కమీషనర్ హామీ ఇచ్చారు. ఈ యాప్ ను ఉపయోగించి రాజకీయ దుష్ప్రవర్తన లాంటి సంఘటనలను నిమిషాల వ్యవధిలోనే ఎటువంటి రిటర్నింగ్ ఆఫీసర్ కార్యాలయానికి వెళ్ళకుండానే నివేదించవచ్చని తెలిపారు. ఫిర్యాదు అందిన వెంటనే ఫిర్యాదిదారు ఒక గుర్తింపు నంబర్ ని పొందుతారని, దానిని ఉపయోగించి వారి మొబైల్ లోనే ఫిర్యాదు స్థితిగతులను తెలుసుకోవచ్చని తెలిపారు.

**SITHARAMAN - ATAL PENSION YOJANA:** అటల్ పెన్షన్ యోజన సబ్స్క్రైబర్ స్వచ్ఛందంగా పైదొలగేంతవరకు ప్రీమియం చెల్లింపు కొనసాగుతుందని ఆ విధమైన ఏర్పాటు పథకంలో ఉందని ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ చెప్పారు. ఇటువంటి పింఛన్ యోజనలో అత్యుత్తమ పద్ధతులను కలబోసి ఈ పథకాన్ని రూపొందించారని సీతారామన్ సోషల్ మీడియాలో తెలియజేశారు. సబ్ స్క్రైబర్ల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని అటువంటి అంశాన్ని ఈ పథకంలో చేర్చామని ఆమె చెప్పారు. అటల్ పెన్షన్ యోజనను సరిగ్గా రూపుదిద్దలేదని దానిపై వచ్చే లాభం అతి తక్కువగా ఉంటుందని కాంగ్రెస్ నాయకుడు జయరామ్ రమేష్ చేసిన వ్యాఖ్యలకు స్పందిస్తూ, ఆర్థిక మంత్రి మంచి పెన్షన్ పథకాన్ని రూపొందించేందుకు అనుసరించే పద్ధతులేమిటో జైరామ్ రమేష్ కి తెలియదని వ్యాఖ్యానించారు. అటల్ పెన్షన్ యోజన ద్వారా కనీస రిటర్న్స్ లభిస్తాయని ప్రభుత్వం పెన్షన్ ఫండ్ నియంత్రణ అభివృద్ధి ప్రాధికార సంస్థకు సబ్సిడీ చెల్లించి రిటర్న్స్ లో కొరత లేకుండా చూస్తుందని ఆర్థిక మంత్రి తెలియచేసారు. ప్రస్తుతం అటల్ పింఛన్ పథకంలో పెట్టుబడుల పైన 8% కంటే ఎక్కువ రిటర్న్స్ వస్తున్నట్లు ఆమె తెలియజేశారు.

**JAISHANKAR PHILIPPINES:** విదేశీ వ్యవహారాల మంత్రి డాక్టర్ ఎస్ జై శంకర్ ఈరోజు ఫిలిప్పీన్స్ అధ్యక్షుడు బాంగ్ బాంగ్ మార్క్ కోసం కలుసుకున్నారు. ప్రస్తుతం ఫిలిప్పీన్స్ లో

పర్యటిస్తున్న డాక్టర్ జయశంకర్ మనీలాలో ఆ దేశ అధ్యక్షుడిని కలుసుకుని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ శుభాకాంక్షలు ఆయనకు తెలియచేశారు. మార్కోస్, భారత ఫిలిప్పీన్స్ దేశాల మధ్య సంబంధాలను కొత్త రంగాలకు తీసుకువెళ్లి రెండు ప్రజాస్వామ్యాల మధ్య సమన్వయాన్ని సహకారాన్ని మరింత పటిష్టం చేస్తారని ఆయన సోషల్ మీడియాలో పేర్కొన్నారు. మనీలాలో ఆగి ఉన్న భారత తీర ప్రాంత రక్షక దళానికి చెందిన నౌక సముద్ర పెహరేదార్ని కూడా డాక్టర్ జయశంకర్ సందర్శించారు.

**KAVITHA:** ఢిల్లీ మద్యం కుంభకోణంలో అరెస్టయి ప్రస్తుతం ఎన్ ఫోర్స్ మెంట్ డైరక్టరేట్ కస్టడీలో ఉన్న బిఆర్ఎస్ నాయకురాలు, శాసనమండలి సభ్యురాలు కవితకు ఢిల్లీ కోర్టు ఈరోజు వచ్చే నెల 9వ తేదీ వరకు జ్యుడీషియల్ కస్టడీ విధించింది. ఆమెని ఈరోజు తీహార్ జయలుకి తరలించారు. కాగా కవిత దాఖలు చేసిన మధ్యంతర బెయిల్ పిటిషన్ పై విచారణను వచ్చే నెల 1వ తేదీకి కోర్టు వాయిదా వేసింది. కుమారుడి పరీక్షల నేపథ్యంలో కవిత న్యాయవాది న్యాయస్థానాన్ని మధ్యంతర బెయిల్ కోరారు. కాగా కవితను తదుపరి కస్టడీలో విచారించాల్సిన అవసరం లేదని ఈడీ న్యాయస్థానానికి తెల్పింది. ఈ కేసులో కస్టడీ ముగియడంతో కవితను ఈడీ కోర్టులో హాజరు పరిచింది. కవితను కస్టడీలో విచారించేందుకు ప్రత్యేక న్యాయమూర్తి కావేరీ బవేజా గతంలో అనుమతించారు. న్యాయస్థానంలో ప్రవేశించేముందు కవిత మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ – ఇది చట్టవిరుద్ధమైన కేసుగా పేర్కొన్నారు. ఢిల్లీ మద్యం లైసెన్సులో లభించిన పెద్ద వాటాకు ప్రతిఫలంగా ఆమ్ ఆద్మీ పార్టీకి వంద కోట్ల ముడుపులు చెల్లించినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న సౌత్ గ్రూప్ లో కవిత కీలక సభ్యురాలని ఈడీ ఆరోపించింది.

**PM - BELGIUM PM:** ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఈరోజు బెల్జియం ప్రధానమంత్రి అలెగ్జాండర్ ఢీ క్రూ తో మట్లాడి వివిధ రంగాల్లో ద్వైపాక్షిక సంబంధాలను పటిష్ట పరచే విషయం చర్చించారు. వాణిజ్యం, పెట్టుబడి, పరిశుభ్రమైన సాంకేతిక పరిజ్ఞానాలు, సెమీ కండక్టర్లు,

ఔషధరంగం, గ్రీన్ హైడ్రోజన్, ఐటి, రక్షణ, రేవులు మొదలైన రంగాల్లో రెండు దేశాల మధ్య సంబంధాల గురించి ప్రధానమంత్రి ఆయనతో చర్చించారు.

**SUICIDE ATTACK-PAKISTAN:** పాకిస్తాన్లోని ఖైబర్ pakhtun ఖ్వా ప్రాంతంలోని సాంగ్ల నగరంలో జరిగిన ఆత్మహత్య దాడిలో ఐదుగురు చైనా జాతీయులు ఒక పాకిస్తానీ మరణించారు. ఆత్మాహుతి ఉగ్రవాది పేలుడు పదార్థాలు నిండిన వాహనాన్ని చైనా ఇంజనీర్లను తీసుకువెళుతున్న ఒక వాహనాన్ని ఢీకొనడంతో ఈ దాడి జరిగిందని పోలీసులు తెలిపారు. ఇస్లామాబాద్ నుంచి దాసు క్యాంపుకు వెళుతున్న చైనా ఇంజనీర్లు ఈ ఘటనలో మరణించారు రాష్ట్ర పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని సహాయ రక్షణ చర్యలు చేపట్టారు.

**BRIDGE-BALTIMORE:** అమెరికాలోని బాల్టీ మోర్ లో ఈరోజు ఒక నౌక ఢీకొనడంతో ప్రధాన వంతెన ఒకటి కూలిపోయింది. ఫ్రాన్సిస్ స్కాట్ కీ వంతెన ఈరోజు పాక్షికంగా కూలిపోయినట్లు బాల్టీ మోర్ నగర అగ్నిమాపక దళం తెలిపింది. తీవ్రమైన చలి నెలకొని పొగ మంచు కారణంగా దృగ్గోచరత లేని కారణంగా సహాయ రక్షణ చర్యలకు ఆటంకం కలుగుతుంది. వంతెన కూలిపోడంతో కనీసం 20 మంది కనిపించకుండా పోయారని అనేక వాహనాలు నదిలోకి పడిపోయాయని తెలుస్తోంది.

**BRIDGE-BALTIMORE**

In the US a major portion of Francis Scott Key Bridge collapsed after being struck by a container ship in Baltimore today. The Baltimore city fire department officials described the collapse of the Bridge as a "mass casualty multi agency incident. The conditions were unsafe for rescuers due to freezing conditions and limited visibility. The rescue workers are searching for around 20 people and multiple vehicles are believed to have fallen into river. The ship caught fire and appeared to sink after hitting the bridge.